# ఆయన మనకు ప్రవక్తలను అనుగ్రహించాడు

మొదటి పాఠము

## ముఖ్యమైన వ్యాఖ్యాన దృక్కోణములు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్ఠింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ... 1
మన సందేహము ... 1
సందేహము యొక్క మూలాలు ... 2
ప్రవచన గ్రంథాలు ... 2
సంఘము ... 2
సందేహము యొక్క ఫలితాలు ... 3
వంచించబడుట ... 3
ఉదాసీనత ... 4
ప్రవక్త యొక్క అనుభవము ... 5
మానసిక స్థితి ... 5
ప్రేరణ ... 6
అనాలోచిత ప్రేరణ ... 6
కర్బన సంబంధమైన ప్రేరణ ... 6
గ్రహణశక్తి ... 6
వాస్తవిక అర్థము ... 8
సుప్రసిద్ధ లోతైన వివరణ ... 8
పరమాణుకము ... 8
అచారిత్రికమైన ... 8
సరైన లోతైన వివరణ ... 9
సాహిత్య సందర్భము ... 10
చారిత్రిక సందర్భము ... 10
క్రొత్త నిబంధన దృక్కోణాలు ... 11
అధికారము ... 11
ప్రవచన లేఖనాలు ... 11
ప్రవచన ఉద్దేశాలు ... 12
అనువర్తనము ... 13
ప్రవచనాత్మక అంచనాలు ... 13
ప్రవచనాత్మక నెరవేర్పులు ... 14
ముగింపు ... 15



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆయన మనకు ప్రవక్తలను అనుగ్రహించాడు

మొదటి పాఠము

ముఖ్యమైన వ్యాఖ్యాన దృక్కోణములు

## ఉపోద్ఘాతము

"రిచార్డ్, మీకు పెద్ద సంఘము కావాలంటే, బైబిలు ప్రవచన సభను ఏర్పాటు చేసి, యేసు త్వరగా వచ్చుచున్నాడు అని అందరికీ చెబితే సరిపోతుంది" అని చెప్పిన ఒక స్నేహితుడు నాకు ఉన్నాడు. క్రైస్తవ పుస్తకశాలలో మరియు క్రైస్తవ టెలివిజన్ ను నేను చూసినప్పుడు, అతడు చెప్పినది నిజమే అని నేను నిర్ధారకొచ్చాను. చాలామంది ప్రజలు ప్రవచనమును గూర్చి సంతోషిస్తారు ఎందుకంటే యేసు త్వరగా వచ్చుచున్నాడు అని పురాతన కాల ప్రవక్తలు వారికి చెబుతున్నట్లుగా వారు నమ్ముతారు.

చాలామంది క్రైస్తవులు పాత నిబంధన ప్రవచనము పట్ల తక్కువ ఆసక్తి చూపుతారు కాని ఒకవేళ వారు ఆసక్తిని చూపినయెడల వెంటనే వారి ఆలోచనలు క్రీస్తు యొక్క రెండవరాకడ మరియు యుగాంతపు సంఘటనల వంటి వాటి మీదికి వెళ్తాయి. అనేక డినామినేషన్లకు చెందిన వివిధ క్రైస్తవ నాయకులు ప్రవచనాత్మక రచనల యొక్క ప్రతి పేజీలో ఈ అంశాల కొరకు వెదకమని ప్రజలను ప్రోత్సహిస్తారు. మన మనస్సులు సహజంగా ఈ అంశాల వైపు వెళుతున్నప్పటికీ, ఈ పాఠంలో మనం పాత నిబంధన ప్రవచనము యెడల మరింత తెలివిగా వ్యవహరించబోవుచున్నాము – ఇది ప్రవక్తలు స్వయంగా పాటించిన విధానం. మరియు మనం అలా చేస్తుండగా, మనం ఊహించే దానికంటే ఎక్కువ విషయములను ప్రవక్తలు తెలియజేయుచున్నారు అను విషయమును మనం గ్రహిస్తాము.

ఈ పాఠమునకు మనము "ముఖ్యమైన వ్యాఖ్యానశాస్త్ర దృక్కోణాలు" అనే పేరు పెట్టాము ఎందుకంటే బైబిలు ప్రవచనమును బాధ్యతాయుతముగా చేపట్టాలంటే మనము గ్రహించవలసిన వ్యాఖ్యాన లేదా అనువాద పరిగణలను గుర్తించవలసియుంటుంది. ఈ ఆరంభ పాఠమును నాలుగు భాగములుగా విభజించుదాము: పాత నిబంధన ప్రవచనములు గూర్చి మనకున్న సందేహము, మరియు తరువాత ఈ సందేహమును అధిగమించుటకు సహాయపడే మూడు అంశాలను మనం చూద్దాము – ప్రవక్తల అనుభవము యొక్క స్వభావము, వాస్తవిక అర్థమును కనుగొనవలసిన అవసరత, మరియు చివరిగా, పాత నిబంధన ప్రవచనము యెడల క్రొత్త నిబంధన దృక్కోణములు. మనకున్న సందేహమును మొదటిగా చూద్దాము.

## మన సందేహము

కొంతమంది క్రైస్తవులకు బైబిలులోని ఇతర భాగముల కంటే కొన్ని భాగములు బాగా తెలుసు అని మీరు ఎప్పుడైనా గమనించారా? పాత నిబంధనలో, పంచగ్రంథములోని కథలు బాగా సుపరిచితమైనవి. ప్రేరేపించబడిన బైబిలు పాఠకులకు యెహోషువ మరియు న్యాయాధిపతులు తెలుసు, మరియు కొంతమంది విశ్వాసులు సమూయేలు, రాజులు మరియు దినవృత్తాంతముల గ్రంథములను కూడా బాగా అర్థం చేసుకుంటారు. అయితే, "యెషయా దేనిని గూర్చినది?" లేదా "ఆ జెఫన్యా సంగతి ఏమిటి?"



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

"హగ్గయి ఉత్కంఠభరితమైన పుస్తకం కాదా?" అని ఎవరైనా అడిగినప్పుడు, ఈ పుస్తకములను గూర్చి మనకు అంత తెలియదు గనుక మనం మౌనంగా ఉంటాము. పాత నిబంధన ప్రవచనములను గూర్చిన వివరణలను కాపరులు మరియు క్రైస్తవ బోధకులు కూడా నివారిస్తూ ఉంటారు ఎందుకంటే బైబిలులోని ఈ భాగమును గూర్చి వారు చాలా సందేహంతో ఉంటారు.

పాత నిబంధన ప్రవచనమును గూర్చిన ఈ అధ్యయనమును మనం ఆరంభించుచుండగా మన సందేహమును గూర్చి పరిశీలిస్తూ ఆరంభించడం చాలా ప్రాముఖ్యమైయున్నది. మనము రెండు ప్రాథమిక ప్రశ్నలను అడుగుదాము: మన సందేహము యొక్క మూలములు ఏమిటి, మరియు ఈ సందేహము యొక్క కొన్ని ఫలితాలు ఏమిటి? పాత నిబంధన ప్రవచనమును గూర్చి మనలో చాలామందికి కలిగే సందేహమునకు కొన్ని మూలములను చూస్తూ ఆరంభించుదాము.

## సందేహము యొక్క మూలాలు

లేఖనములోని ఈ భాగము యెడల క్రైస్తవులకు సమస్యలను కలిగించే కనీసం రెండు విషయాలు ఉన్నాయి. మొదటిగా, స్వయంగా ప్రవచన గ్రంథాలు, మరియు రెండవదిగా సంఘములో అసమ్మతి.

### ప్రవచన గ్రంథాలు

లేఖనములోని ప్రవచన గ్రంథాలు గ్రహించడానికి బహుశా చాలా కష్టమైన భాగాలు అని ఒప్పుకుందాము. చాలామంది క్రైస్తవులు కొందరు ప్రవక్తల పేర్లను ఉచ్చరించడానికి కూడా కష్టపడతారు, కాబట్టి ప్రవక్తల మాటలను వారు అర్థము చేసుకుంటారని మనము ఆశించలేము. వారి గ్రంథములలోని విషయాలను గూర్చి మనం తరచుగా సందేహంతో ఉంటాము. అవి ఒకదానితో ఒకటి పొంతనలేనివిగా ఉంటాయి; ఒక వచనము మరొక వచనములోనికి నడిపించేదిగా ఉండదు. మరియు ప్రవక్తలు పొడుపుకథ మరియు విడి కథలలో మాట్లాడతారు, మరి కొన్నిసార్లు వారి మాటలు మనకు అసలు అర్థం కావు.

దీనికి తోడు, బైబిలులోని ఈ కాలములో జరిగిన చారిత్రిక సంఘటనలను గూర్చి మనకు పెద్దగా తెలియదు. రాజులు, రాజ్యాలు, యుద్ధములు మరియు ఇతర సంఘటనలు చాలా సంక్లిష్టమైనవి గనుక వాటిని గూర్చి నేర్చుకొనడం ప్రయాసమే అవుతుంది. చాలామంది క్రైస్తవులు పాత నిబంధన ప్రవక్తల గ్రంథాలను చదివినప్పుడు, ఏదో విదేశంలోకి, ఒక వింత ప్రదేశంలోకి ప్రవేశించినట్లుగా భావిస్తారు. వీధి గుర్తులు అర్థంవంతంగా ఉండవు. ఆచారాలు వింతగా ఉంటాయి. మరియు ప్రవచన గ్రంథాలు స్వయంగా కలిగించే క్లిష్టతల కారణంగా మనం దిగ్భ్రాంతినొందుతాము.

### సంఘము

మన సందేహముకు రెండవ ప్రధాన మూలము ఉంది: అది సంఘము. క్రైస్తవ సంఘము అనేక రంగాలలో సామరస్యము కలిగిన బోధనలను కలిగి ఉంది. అయితే, పాత నిబంధన ప్రవచన గ్రంథాలను వివరించే విషయంలో మాత్రం, ఏ విధమైన సామరస్యం లేదు, కేవలం అసమ్మతి మాత్రమే ఉంది. మీరు ఇటువంటి చర్చలు వినేయుంటారు – మీరు ఎవరు? మీరు ప్రీమిలీనియల్ యుగపు వాదివా? మీరు శ్రమల కాలమునకు ముందు ఎత్తబడుటను నమ్ముతారా, లేదా శ్రమల కాలము మధ్యలో ఎత్తబడుటను నమ్ముతారా, లేదా శ్రమలకాలము తరువాత ఎత్తబడుటను నమ్ముతారా? మీరు ప్రీమిలీనియల్ వాదులు

కాగోరుచున్నారా లేక చారిత్రిక ప్రీమిలీనియల్ వాదులు కాగోరుచున్నారా? మీరు ఆశావాద లేక నిరాశావాద మిలీనియల్ వాదమును నమ్మనివారిగా ఉండగోరుచున్నారా? మనము ఒక డినామినేషన్ ను హత్తుకొని, మిగిలిన వారందరూ తప్పు అని భావిస్తాము. తరువాత మనము మరొక గుంపులోకి వెళ్లి, దీనికి విరుద్ధంగా వింటాము. ఇవాంజిలికల్ క్రైస్తవులు విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను అంగీకరించినప్పటికీ, ప్రవచన విషయానికి వచ్చేసరికి మన మధ్య అంత సామరస్యం ఉండదు. ప్రవక్తల అనువాదమును గూర్చి సంఘము బహుగా విభజించబడినందున, గొప్ప నిశ్చయతతో ఈ వాక్యభాగములను చదవడం మనకు చాలా కష్టంగా ఉంటుంది.

## సందేహము యొక్క ఫలితాలు

మనం అనుభవించే ఈ లోతైన సందేహము కొన్ని విచారకరమైన ఫలితాలకు దారితీసింది. బైబిలులోని ఈ భాగము యెడల మనకు ఉన్న సందేహము నుండి కలుగు కనీసము రెండు ప్రధానమైన ఫలితాలను నేను ఆలోచించగలను: వంచించబడుట మరియు ఉదాసీనత.

### వంచించబడుట

వంచించుట అనేది మన చుట్టూ జరుగుతూనే ఉంటుంది. చాలా అసమ్మతి మరియు సందేహము ఉంది గనుక "ప్రవచన నిపుణులు"గా పిలువబడే వారు సందేహముకు ఒక క్రమమును తీసుకురావాలని ముందుకు వచ్చారు. వారు తమ అభిప్రాయములను ఖచ్చితముగా వాస్తవమైనట్లు భావిస్తూ, వాటిని బోధించుచూ సంచరించుట ద్వారా ఇలా చేస్తారు.

వంచింపబడుటను గూర్చి ఇటువంటి అనేక ఉదాహరణలు నా మనస్సుకు వస్తాయి. ఇటీవల దశాబ్దములలో, లెక్కలేనన్ని పుస్తకాలు మరియు బోధకులు చెప్పినదేమిటంటే, 1948లో ఇశ్రాయేలు స్థాపన క్రీస్తు రాకడకు ముందు కడవరి తరముకు గుర్తుగా ఉంది. 1948 తరువాత క్రీస్తు నలభై సంవత్సరముల ఒక తరములోపు తిరిగి రావాలని విస్తృతంగా బోధించబడింది – "ఇశ్రాయేలు తమ దేశముకు తిరిగి వచ్చిన తరువాత కేవలం ఒక తరమునకే, అనగా బైబిలు ప్రకారం నలభై-సంవత్సరములకే క్రీస్తు ఆయన సంఘము కొరకు తిరిగివస్తాడు."

సరే, నలభై సంవత్సరములు గడచిపోయాయి కాని ఏమి జరుగలేదు. 1988వ సంవత్సరం తరువాత, యోచనలన్నీ ఆగిపోతాయి అని మనం ఆశించియుంటాము, కాని అది జరుగలేదు. సంవత్సరములు గడచుచుండగా, ప్రవచన నిపుణులు తమ దృష్టిని మరొకచోట కేంద్రీకరించారు. 2000 సంవత్సరములో అంతము ఉంటుంది అని వారు అప్పుడు పేర్కొన్నారు. అంచనాలు మరలా అస్థిరంగా ఉన్నాయి. యుగాంతం దగ్గరలోనే ఉంది అని పత్రికలు మరియు వార్తాపత్రికలు కూడా చెబుతాయి; సూచనలన్నీ అంతమును సూచించుచున్నాయి. క్రీస్తు రాకడను గూర్చిన పాత నిబంధన ప్రవచనములు నెరవేరబడబోవుచున్నవి అని ప్రతి ప్రస్తుత సంఘటన, ప్రతి యుద్ధము, ప్రతి భూకంపము, ప్రతివిధమైన ఆర్థిక సమస్య తెలియజేస్తున్నాయని అవి మనకు చెబుతాయి. మరియు వాస్తవంగా చెప్పాలంటే, ప్రవచన సభల యొక్క ఆచరణాత్మక అనువర్తనము ఇదే: "మా పుస్తకాలు కొనండి." "మా పరిచర్యకు డబ్బు ఇవ్వండి." విచారకరంగా, "నిపుణులు"గా పిలువబడే వీరివలన క్రైస్తవులు చాలా సునాయాసంగా

వంచింపబడుతున్నారు. ప్రవక్తల గ్రంథాలను ఎలా అర్థం చేసుకోవాలో తెలియకపోవడంతో మనలో వేలాదిమంది ఒక వ్యాఖ్యానం నుండి మరొక వ్యాఖ్యానంలోకి ఊగిసలాడుచున్నారు.

## ఉదాసీనత

వంచింపబడుట అనేది పాత నిబంధన ప్రవచనమును గూర్చి మనము కలిగియున్న సందేహమునకు ఒక ఫలితము మాత్రమే. మనము చూడగలిగే మరొక ఫలితము కూడా ఉంది. బైబిలులోని ఈ భాగమును అర్థము చేసుకొనుటలో మనం చాలాసార్లు ఉదాసీనంగా ఉంటాము. చాలామంది క్రైస్తవులు ప్రవచనమును దృష్టించే విషయంలో అనేక దశల గుండా ప్రయాణిస్తారు. మొదటిగా, వారు చాలా ఉత్సాహంగా ఆరంభిస్తారు. ఎవరో బోధించుటను వారు వింటారు మరియు సమావేశములకు వెళ్లడానికి మరియు ప్రవక్తలను గూర్చిన పుస్తకాలు చదవడానికి ఎంతో ఉత్సాహంగా ఉంటారు. అయితే తరువాత, ఈ విశ్వాసులు సంక్షోభముకు గురౌతారు, ఎందుకంటే వారి బోధకులు వారికి అసత్యములను ప్రవచించారు. మరియు అనేక సందర్భములలో, ఈ క్రైస్తవులే గొప్ప ఉదాసీనతతో మిగిలిపోతారు. బైబిలులోని ఈ భాగమును అర్థం చేసుకొనే ప్రయత్నమును వారు ఆపివేస్తారు.

నేను హైస్కూలులో ఉన్నప్పుడు, నా విషయంలో కూడా ఇదే జరిగింది. నేను అప్పుడే విశ్వాసములోకి వచ్చిన క్రొత్త క్రైస్తవుడను మరియు నా బోధకులందరు నాతో ఇలా చెప్పారు, "రిచార్డ్, యేసు త్వరగా వచ్చుచున్నాడు." కాబట్టి, కాలేజీకి వెళ్లాలను ఆలోచనను కూడా నేను విడిచిపెట్టేశాను. సంతోషకరంగా, వారు తప్పు చెప్పారని వెంటనే నేను కనుగొని, నేను వెళ్లి నా జీవితమునకు సరైన దిశనిచ్చాను. కాని పాత నిబంధన ప్రవచనము యెడల నేను చాలా ఉదాసీనంగా అయిపోయాను. "బైబిలులోని ఈ భాగమును నేను అర్థం చేసుకోలేను. నేను అర్థం చేసుకొనగలిగే ఇతర భాగములను నేను అధ్యయనం చేయాలి" అని నాలో నేను ఆలోచించుకున్నాను. మరియు ఈ విషయమును నేను మీకు చెప్పాలి, నేను వెళ్లిన ప్రతిచోట, పాత నిబంధన ప్రవచనము యెడల ఉదాసీనంగా ఉన్న క్రైస్తవులను చూశాను.

నేడు చాలామంది విశ్వాసులు పాత నిబంధన ప్రవచనము యెడల ఉదాసీనంగా ఉన్నారని నేను భయపడుచున్నాను. బైబిలులోని ఈ భాగమును అర్థం చేసుకొను ప్రయత్నమును వారు విడిచిపెట్టారు ఎందుకంటే నిరుత్సాహము మరియు వంచించబడుటవలన వారు అలసిపోయారు. "ప్రవచనమును గూర్చి చింతపడవద్దు. ఏదేమైనా అది మీకు అర్థం కాదు," అని ఎంతోమంది సేవకులు నాకు చెప్పారు. కాబట్టి, బైబిలులోని ఈ భాగమును గూర్చి మనం మరచిపోతాము.

మంచిది, ఈ పరిస్థితిని మార్చే సమయం వచ్చింది. పాత నిబంధన ప్రవచనమును గూర్చి మనం నేర్చుకుంటే "సిద్ధాంతముల వలయము" యొక్క బారిన పడకుండా ఉంటాము. అయితే ఉదాసీనతను నివారించుటకు కూడా ప్రవచనము గూర్చి మనం నేర్చుకోవాలి. మనం విస్మరించడానికి దేవుడు బైబిలులో ప్రవచనమును ఉంచలేదు. లెక్కలేన్నని మార్గములలో దీని ద్వారా మనం ప్రయోజనం పొందాలని ఆయన ఈ భాగమును మనకు ఇచ్చాడు, మరియు ప్రవచనమును గూర్చిన సందేహములో లేదా అజ్ఞానంలోనే ఉండిపోయి మనం సంతృప్తి చెందకూడదు.

పాత నిబంధన ప్రవచనముల విషయంలో ఈ సమస్యలను మనందరం గుర్తిస్తామని నా ఆలోచన, కాని ఇప్పుడు మనం మరొక ప్రశ్న అడగాలి. పాత నిబంధన ప్రవచనముల యెడల మన గ్రహింపును మరియు మన జ్ఞానమును పెంపొందించుకొనుటకు ఈ సమస్యలను విస్మరించాలంటే ఏవిధమైన

విషయాలను మనం అర్థం చేసుకోవాలి? వంచించబడుట మరియు ఉదాసీనతలను నివారించడానికి మనం కనీసం మూడు ప్రధానమైన విషయాలను అన్వేషించాలి. ప్రవక్త అనుభవము యొక్క స్వభావమును మనం నేర్చుకోవాలి, మరియు ప్రవచనముల మూలార్థము యొక్క ప్రాముఖ్యతను కూడా మనం పునరుద్ఘాటించాలి. మరియు పాత నిబంధన ప్రవచనములను క్రొత్త నిబంధన ఏవిధంగా నిర్వహించిందో ఒక మంచి అవగాహనను మనం పొందాలి. ఈ మూడు అంశాలు చాలా ప్రాముఖ్యమైనవి గనుక ఈ పాఠములలో వీటిని మనము చర్చించుదాము. ఈ సమయంలో, కొన్ని ప్రాథమిక ఆలోచనలను మాత్రం మనం పరిచయం చేద్దాము.

## ప్రవక్త యొక్క అనుభవము

పాత నిబంధన ప్రవక్త యొక్క అనుభవమును మొదటిగా చూద్దాము. పాత నిబంధన ప్రవచనమును అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని మనం ఆశించినట్లైతే, ప్రవక్తల అనుభవమును మనం జాగ్రత్తగా పరిశీలనచేయాలి. దేవుని యొద్ద నుండి వచ్చిన ఈ దూతలకు ఏమి జరిగింది? దేవుని వాక్కును ప్రకటించుచుండగా వారు ఏమి అనుభవించారు? ప్రవక్తలను గూర్చి మాట్లాడే వ్యక్తులను గూర్చి నేను చదివినప్పుడు మరియు వినినప్పుడు, వారి అనుభవములను గూర్చి కనీసం మూడు అపోహాలు వెలుగులోకి వచ్చాయి. ప్రవక్తల యొక్క మానసిక పరిస్థితిని చాలామంది క్రైస్తవులు అపార్థం చేసుకుంటారు. ప్రవక్తల మాటలను దేవుడు ఏ విధంగా ప్రేరేపించాడో ఆ మార్గములను కూడా మనం తప్పుగా అర్థం చేసుకుంటాము. మరియు పాత నిబంధన ప్రవక్తల యొక్క గ్రహణశక్తిని గూర్చి, వారి మాటలను వారు అర్థం చేసుకున్న విధానమును గూర్చి మనకు చాలాసార్లు సరైన ఆలోచన ఉండదు.

### మానసిక స్థితి

మొదటిగా, ప్రవక్తలు తమ ప్రవచనములను పొందుకున్నప్పుడు ఆచరణాత్మకంగా వారు మతిభ్రమించిన స్థితిలో ఉన్నట్లుగా చాలామంది బైబిలు విద్యార్థులు భావిస్తారు. ప్రవక్తలు దేవుని ఆత్మలో మునిగిపోయారు గనుక తమ భావాలను కోల్పోయారు. కనాను దేశపు బయలు మరియు ప్రాచీన, ఆధునిక ప్రపంచంలోని ఇతర మతాల ప్రవక్తల మాదిరిగా వీరు కూడా మతిభ్రమించిన స్థితిలోకి వెళ్లారు.

ఇప్పుడు ప్రవక్తలను గూర్చిన ఈ దృక్కోణము చాలా చోట్ల పరిగణలో ఉన్నప్పటికీ, ఇది లేఖన సాక్ష్యాలతో సరిపోలడం లేదు. పాత నిబంధన ప్రవక్తలు దేవుని నుండి విని మరియు చూచి ఆశ్చర్యపోయిన సందర్భాలు ఉన్నట్లు మనం నిశ్చయత కలిగియుండవచ్చని నా ఆలోచన. 8వ అధ్యాయములో, దేవుని ఆత్మ యెహెజ్కేలు తలవెంట్రుకలు పట్టుకొని పైకెత్తి, కొన్ని వందల మైళ్ళు బబులోను నుండి యెరూషలేము దేవాలయము వైపుకు అతనిని తీసుకువెళ్లినప్పుడు, అతడు ఏ మానసిక స్థితిలో ఉన్నాడో మనం ఊహించవచ్చు. కాని ఈ స్థితిలో కూడా, యెహెజ్కేలు పూర్తిగా తనపై నియంత్రణను కోల్పోలేదు. అతని మతి భ్రమించలేదు. బదులుగా, యెహెజ్కేలు గ్రంథములోని ఈ

భాగమును మనం చదివినప్పుడు, అతడు దేవునితో సంభాషించగలుగుతుండడం మనం గమనిస్తాము. నాటకీయ పరిస్థితులలో కూడా పాత నిబంధన ప్రవక్తలు, దేవుడు ఆయన వాక్కును బయలుపరుస్తుండగా అప్రమత్తంగా, అవగాహన కలిగి ఉన్నారు.

## ప్రేరణ

ప్రవక్త అనుభవమును గూర్చి ప్రసిద్ధిగాంచిన రెండవ అపోహ ఏమిటంటే వారు దేవుని చేత ప్రేరేపించబడిన విధానం.

### అనాలోచిత ప్రేరణ

దురదృష్టవశాత్తూ, చాలామంది క్రైస్తవులు పాత నిబంధన ప్రవక్తలను అనాలోచిత ప్రేరణ పొందినవారిగా పరిగణిస్తారు. ప్రవక్తలను నిష్క్రియాత్మక సాధనములుగా మనం పరిగణిస్తూ ఉంటాము. యెషయా మాట్లాడినప్పుడు, తన పెదవులను కదలించునట్లు అతడు దేవునిని అనుమతించాడు. ఆమోసు ప్రకటించినప్పుడు, దేవుడు అతని నోటి ద్వారా ప్రతి మాటను మాట్లాడింపజేశాడు. బైబిలులోని ఇతర భాగములను గూర్చి ఈ విధంగా మనము చాలా తక్కువగా ఆలోచిస్తాము, కాని పాత నిబంధన ప్రవక్తల విషయానికి వస్తే, వారు నిష్క్రియాత్మక సాధనాలు, కేవలం దేవుని మాటలు తెలియజేసే దూతలుగా మనం వారిని భావిస్తాము.

### కర్బన సంబంధమైన ప్రేరణ

ప్రేరణను పరిశీలన చేసే ఈ సుప్రసిద్ధ విధానమునకు భిన్నంగా, ఈ పాఠములలో మనము "కర్బన సంబంధమైన ప్రేరణ"ను ఉపయోగిద్దాము. పరిశుద్ధాత్ముడు ప్రవక్తల రచనలను ప్రేరేపించాడు గనుక వాటిలో తప్పులు లేవు అని మనం నమ్ముతాము. కాని అదే సమయంలో, లేఖన రచనలను దేవుడు ప్రేరేపించినప్పుడు, ఆయన మానవ రచయితల యొక్క దృక్కోణములను, ఆలోచనలను మరియు వ్యక్తిత్వములను ఉపయోగించాడు. క్రొత్త నిబంధన గ్రంథములో ఇది వాస్తవమని మనకు అర్థమౌతుంది. పౌలు పత్రికలు అతని యొక్క వ్యక్తిత్వమును మరియు నేపథ్యమును ప్రతిబింబిస్తాయి. మరియు నాలుగు సువార్తల మధ్యనున్న భిన్నత్వాలు మానవ రచయితల యొక్క ఆలోచనలు మరియు లక్ష్యాలలోని భిన్నత్వాల ద్వారా ప్రధమంగా కలిగాయని మనం గుర్తిస్తాము. ఇదే విధంగా, దేవుడు ప్రవక్తలను ప్రేరేపించుచుండగా, వారి వ్యక్తిత్వములను, అనుభవములను మరియు ఉద్దేశములను ఆయన ఉపయోగించాడు. పాత నిబంధన ప్రవచనమును మనం అర్థం చేసుకోవాలని ఆశిస్తే, వారి అనుభవమును గూర్చి అనాలోచిత అవగాహనను మనము తిరస్కరించాలి మరియు వారు కూడా మానవులని గ్రహించి, దేవుడు వారిని పూర్తిస్థాయిలో ప్రేరేపించిన మార్గాలను వెదకాలి.

## గ్రహణశక్తి

ప్రవక్తల అనుభవములను గూర్చి మనము కలిగియున్న ఇతర అపోహలతో పాటుగా, ప్రవక్తలు తమ మాటలను ఎంత బాగుగా అర్థం చేసుకున్నారో అను విషయము మీద మనకు అంత మంచి అవగాహన లేదు. వాస్తవంగా చెప్పాలంటే, ప్రవక్తలు అజ్ఞానులు అని లేదా వారు చెప్పేది వారే అర్థం

చేసుకోలేకపోతారు అని చాలామంది క్రైస్తవులు భావిస్తారు. ఒక ఉదాహరణగా, ఎవరైనా ఆమోసును నిలదీసి, “నీవు చెప్పే దాని యొక్క అర్థం ఏమిటి?” అని అడిగితే, ఆమోసు ఈ విధంగా స్పందించాలి అని చాలామంది క్రైస్తవులు భావిస్తారు: “నేను చెప్పేది నాకు తెలియదు; దేవుడు చెప్పినది మాత్రమే నేను చెబుతాను.”

సరే, ఈ అపోహకు విరుద్ధంగా, ప్రవక్తలు గ్రహింపు శక్తిని కలిగినవారు అని బైబిలు బోధిస్తుంది. వారు చెప్పినది చాలావరకు వారు అర్థం చేసుకున్నారు. ఉదాహరణకు, దానియేలు 12:8లో, దానియేలు ఇలా ఒప్పుకున్నాడు.

> **నేను వింటినిగాని గ్రహింపలేకపోతిని (దానియేలు 12:8).**

దానియేలు యొక్క అర్థము ఏమిటో గ్రహించుటకు మనము జాగ్రత్తవహించాలి. అతను ప్రభువుతో మాట్లాడుచుండగా తననుగూర్చి తాను ఇలా వివరించుకున్నాడు,

> **నా యేలినవాడా, వీటికి అంతమేమి? (దానియేలు 12:8).**

దానియేలు విన్నది మరియు వ్రాసినది గ్రహించాడని మీరు చూస్తారు; అతనికి పదాలు తెలుసు; అతనికి వ్యాకరణం తెలుసు – ఇవి ఆయన మాటలు. కాని, అతను సమస్తము గ్రహించలేదు. ప్రవచనం ఎలా నెరవేరుతుందో స్పష్టంగా తెలియదు అని అతడు ఒప్పుకున్నాడు.

అదే విధంగా, పాత నిబంధన ప్రవక్తలు గ్రహింపుశక్తిగలవారే, కాని వారు చెప్పినదంతా వారు గ్రహింపలేదు అని 1 పేతురు 1:11 మనకు తెలియజేస్తుంది. అక్కడ, పేతురు ఇలా సెలవిచ్చాడు, పాత నిబంధన ప్రవక్తలు

> **... [క్రీస్తు] ఆత్మ, యే కాలమును ఎట్టి కాలమును సూచించుచు వచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి (1 పేతురు 1:11).**

మరో మాటలో చెప్పాలంటే, పాత నిబంధన ప్రవక్తలు కాలము మరియు పరిస్థితుల విషయంలో అజ్ఞానంగానే ఉన్నారని పేతురు చెప్పాడు, కాని వారు పూర్తిగా గ్రహింపు లేనివారిగా ఉన్నారని మాత్రం చెప్పలేదు. విరుద్ధంగా చెప్పాలంటే, మనము చూడబోవుచున్నట్లుగా, ప్రవక్తలు అవగాహన కలిగినవారు, వారు మాట్లాడుచున్న విషయముల పట్ల గ్రహింపు కలిగినవారు. అజ్ఞానంగా ఉండక, దేవుని మార్గముల విషయంలో వారికి విపరీతమైన గ్రహింపు ఉంది.

పాత నిబంధన ప్రవక్తల అనుభవములను గూర్చి అనేకమైన అపోహలు ఉన్నాయి, కాని మనము కేవలము మూడింటిని మాత్రమే చూశాము; వారి యొక్క మానసిక స్థితి, వారి యొక్క ప్రేరణ, మరియు వారి ప్రవచనముల యెడల వారి యొక్క గ్రహణశక్తి. ప్రవచనమును సరిగా అర్థం చేసుకోవాలని మనం ఎప్పుడైనా ఆశిస్తే, వారు మానసికంగా అవగాహన కలిగియున్నారని, వారు కర్బన సంబంధిత ప్రేరణ కలిగియున్నారని మరియు వారు మాట్లాడిన విషయములను చాలావరకు గ్రహించారని మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. ఈ విషయములను జ్ఞాపకం ఉంచుకొంటే, పాత నిబంధన ప్రవచనమును మనం చక్కగా వివరించవచ్చును.

ప్రవక్తల అనుభవము యెడల ఈ ప్రాథమిక దృక్కోణమును మనస్సులో ఉంచుకొని, ముఖ్యమైన రెండవ వ్యాఖ్యానశాస్త్ర దృక్కోణమును మనం చూద్దాము: ప్రవచనములోని వాస్తవిక అర్థము యొక్క ప్రాముఖ్యత.

## వాస్తవిక అర్థము

సంస్కరణ ఉద్యమ కాలము నుండి, మొదటిగా వాక్యభాగము యొక్క వాస్తవిక అర్థమును కనుగొని అటుతరువాత ఆ వాస్తవిక అర్థము యొక్క అధికారమునకు మనం లోబడాలి అని ఇవాంజిలికల్ క్రైస్తవులు విశ్వసించారు. సరే, బైబిలులోని ఇతర భాగముల విషయానికి వస్తే, మనం అలా చేయుటకు సంతోషిస్తాము, కాని పాత నిబంధన ప్రవచన విషయానికి వస్తే, మనము ఈ ప్రాథమిక వ్యాఖ్యాన సూత్రమును మరచిపోతాము. మనము దీనిని ఎలా చేయాలో విశదపరచుటకు, రెండు వేర్వేరు విషయాలను పరిశీలిద్దాము: మొదటిగా, లోతైన వివరణకు ప్రసిద్ధిచెందిన విధానములు, మరియు పాత నిబంధన ప్రవక్తల యొక్క లోతైన వివరణకు సరైన విధానము. పాత నిబంధన ప్రవచనము యొక్క వాస్తవిక అర్థమును గూర్చి విస్తృతమైన, సుప్రసిద్ధమైన విధానములను మొదటిగా చూద్దాము.

### సుప్రసిద్ధ లోతైన వివరణ

నేడు ప్రతిచోటా సద్భావన కలిగిన క్రైస్తవులు, ప్రవక్తలు ఉద్దేశించిన వాస్తవిక అర్థము పట్ల చాలా తక్కువ ఆసక్తి చూపుతూ అనువదిస్తుండుట మీరు చూస్తారు. ఈ సుప్రసిద్ధ విధానములను కనీసం రెండు మార్గములలో వర్ణించవచ్చు: అవి పరమాణుకమైనవి, మరియు అచారిత్రికమైనవి.

#### పరమాణుకము

సుప్రసిద్ధ లోతైన వివరణ పరమాణుకమైనది అని మనం చెప్పినప్పుడు దాని అర్థం ఏమిటి? సరే, ప్రవక్తలను విడివిడిగా కూర్పు చేయబడిన ప్రవచన సేకరణలుగా చదవడం క్రైస్తవులకు చాలా కష్టమైన పని. ప్రవచన గ్రంథమును విస్తృతమైన భాగములుగా చదువుట కంటే, పదసమూహము, లేదా కొన్ని ప్రత్యేక పదముల మీద దృష్టిపెట్టి చదవడం సంతృప్తికరంగా ఉంటుంది. కొన్నిసార్లు, కొన్ని వచనాలు పరిగణలోకి వస్తాయి, కాని చాలామంది క్రైస్తవులు పాత నిబంధన ప్రవక్తలను చదివినప్పుడు పరిగణించేంత పెద్ద సందర్భం ఇది. పాత నిబంధన ప్రవచనముకు పరమాణుకమైన విధానము సరిపోదు.

#### అచారిత్రికమైన

విచారకరంగా, చాలామంది ఇవాంజిలికల్ క్రైస్తవులు కూడా ప్రవక్తల యొక్క చారిత్రిక సందర్భమును పెద్దగా పట్టించుకోరు. వారు మానవ రచయిత మీద దృష్టిపెట్టరు మరియు పాత నిబంధన ప్రవచనముల యొక్క వాస్తవిక శ్రోతల పరిస్థితులను, అవసరతలను పరిగణలోకి తీసుకోరు.

బదులుగా, ప్రవచనములను అర్థముతో నింపబడుటకు వేచిచూస్తున్న ఖాళీ పెట్టెలవలె భావిస్తారు. ఈ ఖాళీ పెట్టెలను నింపే వాస్తవిక అర్థమును మనం కనుగొనలేదు. బదులుగా, మన దినములోని సంఘటనల ఆధారంగా మన సొంత అర్థమును మనం అందిస్తాము. మన ప్రపంచంలో ఏమి జరుగుతుందో చూసి, ప్రవచనము యొక్క ఖాళీ పెట్టెలను ప్రస్తుత, చారిత్రిక సంఘటనతో నింపడానికి చూస్తాము.

ఐరోపాలోని ఒక అద్భుతమైన సంఘములో బోధించడం నాకు జ్ఞాపకముందు, మరియు ప్రశ్నోత్తర సమయంలో, గదిలో చివర కూర్చున్న ఒక వ్యక్తి తన చేతిని పైకెత్తి, "చెర్నోబిల్ లో జరిగిన విధ్వంసం అంత్యకాలముకు సూచనగా ఉందని నీవు భావిస్తున్నావా?" అని అడిగాడు. సరే, నేను నా అనువాదికుని వైపు చూచి, "అతడు అది నిజంగా అడిగాడా?" అని ప్రశ్నించాను. అప్పుడు ఆ అనువాదికుడు, "ఖచ్చితంగా" – ఎందుకంటే "చెర్నోబిల్" అను పదము ఈ వ్యక్తి యొక్క భాషలో "మాచిపత్రి," అని అర్థము మరియు యిర్మీయా 23లో, "మాచిపత్రి" అను పదము అంత్యకాలముకు అనుసంధానంగా ఉపయోగించబడింది. సరే, ఈ వ్యక్తి ఏమి చేశాడు? అతడు బైబిలులో ఒక పదమును కనుగొని, దానిని తన అనుభవముతో అనుసంధానించాడు, ఫలితంగా అతడు అంత్యకాల సూచనను వెలికితీశాడు. సరే, పాత నిబంధన ప్రవక్తల యొక్క చారిత్రిక సందర్భమును పట్టించుకోకుండా వాటిని మనం పరమాణుకముగా చదివినప్పుడు మన సొంత ఆలోచనలను వాటి మీద రుద్దకుండా మనమింకా ఏమి చేయగలము?

పాత నిబంధన ప్రవచనము యెడల మన సొంత అర్థమును చదువుట విస్తృతముగా ఉంది ఎందుకంటే మనలో చాలామంది ఈ వాక్యభాగములను పరమాణుకంగా చదువుతాము గాని రచయిత మరియు శ్రోతల యొక్క చారిత్రిక సందర్భమును పట్టించుకోము. వాస్తవిక అర్థమును విస్మరించినప్పుడు, ఈ లేఖన భాగములకు మన అర్థము ఇచ్చేకంటే మనమింక ఏమి చేయలేము.

## సరైన లోతైన వివరణ

పాత నిబంధన ప్రవచనమును గూర్చిన సుప్రసిద్ధమైన వ్యాఖ్యానమును సరిచేయగల ఒకేఒక మార్గం ఏమిటంటే ఈ వాక్యభాగముల యొక్క వాస్తవిక అర్థముతో పాటుగా సరైన వ్యాఖ్యానమును అభివృద్ధి చేయడం. అనేక సందర్భాలలో, మనము ఏమి చేయగలము అంటే బైబిలులోని ఇతర భాగములకు ఉపయోగించే వ్యాఖ్యానము యొక్క ప్రాథమిక సూత్రములను ఉపయోగించాలి. ప్రవచనము యొక్క వాస్తవిక అర్థమును వ్యాకరణాయుత- చారిత్రిక వ్యాఖ్యానం ద్వారా కనుగొనాలి. ప్రవచనములకు మన సొంత అర్థములను ఇవ్వకుండా జాగ్రత్తపడుటకు గల ఒకేఒక మార్గం ఇది.

"వ్యాకరణాయుత- చారిత్రిక" అను పదము, వాస్తవిక అర్థము కనుగొనుటకు మనము రెండు విషయాల మీద దృష్టిపెట్టాలని చెబుతుంది. మొదటిగా, ప్రవచనము యొక్క వ్యాకరణమును మనం చూడాలి, మరియు సాహిత్య సందర్భము మీద దృష్టిపెట్టుట ద్వారా ఇలా మనం చేస్తాము. మరియు రెండవదిగా, వాస్తవిక రచయిత మరియు వాస్తవిక శ్రోతల యొక్క చారిత్రిక సందర్భమును మనము పరిగణలోకి తీసుకోవాలి.

## సాహిత్య సందర్భము

ఈ పాఠములలో మనము చూడబోవుచున్నట్లుగా, సుప్రసిద్ధ పరమాణుకమైన దృక్కోణములవలె అక్కడక్కడ ఒకటి లేదా రెండు పదాలను చూస్తే సరిపోదు. పెద్ద భాగములను, వచనాలను మరియు అధ్యాయములను, పుస్తకములోని భాగాలను, ప్రవచన గ్రంథములన్నిటిని ఎలా చూడాలో మనం నేర్చుకోవాలి.

ఉదాహరణకు, యెషయా 7:14లో ఉన్న సుప్రసిద్ధ ప్రవచనము మీద మనం ఆసక్తి చూపవచ్చు.

> కన్యక గర్భవతియై కుమారుని కనును (యెషయా 7:14).

క్రైస్తవులు కొన్ని మూల వాక్యాలను గమనిస్తూ సంతృప్తి పొందుతున్నారు – "కన్యక" మరియు "కుమారుడు," మరియు ఆ విధంగా చేసినప్పుడు ఈ వాక్యభాగము యొక్క అర్థమేమిటో తమకు అర్థమైనట్లు వారు భావిస్తారు.

యెషయా 7:14 యెడల ఇటువంటి దృక్కోణముతో మనం సంతృప్తి పొందినంతవరకు, ఈ వాక్యభాగము యెడల బాధ్యతాయుతంగా ఉండాలంటే, ఈ మూల వాక్యాలకు మించి పూర్తి సందర్భమును పరిగణలోకి తీసుకోవాలి. యెషయా 7లో ఈ వచనము ఎలా సరిపోతుంది? యెషయా గ్రంథములోని ఈ భాగములో అది ఎలా సరిపోతుంది? మరియు యెషయా గ్రంథము యొక్క అర్థము మరియు ఉద్దేశ్యముకు ఇదెలా సరిపోతుంది? మనము ఈ ఒక్క వచనమును విస్తృత సందర్భములో పెట్టినప్పుడు దానిని మనం ఖచ్చితంగా అర్థం చేసుకున్నామనే నిశ్చయతను కలిగియుండవచ్చు.

## చారిత్రిక సందర్భము

ప్రవచన గ్రంథము యొక్క విస్తృత సాహిత్య సందర్భమును చూచుటతో పాటుగా, సరైన లోతైన వివరలో ప్రవచనములను వాటి యొక్క చారిత్రిక సందర్భములో చదువుట కూడా భాగామై ఉంటుంది. మనము రచయిత మరియు శ్రోతలను గూర్చి ఆలోచన చేయాలి. చాలామంది క్రైస్తవులు ప్రవచనములను చదివినప్పుడు, ఈ వాక్యభాగములు అనంతములో తేలుయాడుతున్నట్లుగా భావిస్తారు. కాని వ్యాకరణాయుత- చారిత్రిక లోతైన వివరణ ఈ ప్రవచనములను అనంతములో కాదుగాని భూమిమీద ఉంచాలని కోరుతుంది. మనము ఇటువంటి ప్రశ్నలను అడుగుతాము: ఈ మాటలను ఎవరు వ్రాశారు? అవి ఎప్పుడు వ్రాయబడినవి? అతను ఎవరికి వ్రాశాడు? మరియు ఈ మాటలు ఎందుకు వ్రాయబడినవి?

ఉదాహరణకు, యెషయా 7:14ను పరిగణించినప్పుడు, యేసు పుట్టినప్పుడు భూమిని తాకాలనే ఉద్దేశము కలిగి పరలోకములో తేలియాడుచున్న పదసమూహములుగా వీటిని మనం పరిగణించకూడదు. ఈ వచనమును మనం భూమి మీదికి తీసుకురావాలి. యూదయ రాజైన, ఆహాజుతో యెషయా మాట్లాడుచున్న విషయమును వివరించుచున్న వాక్యభాగమును మనం చదువుతున్నామని జ్ఞాపకం చేసుకోవాలి. అప్పుడు మనం ఇలాటి ప్రశ్నలను అడగాలి: యెషయా ఆహాజుకు ఈ మాటలు ఎందుకు చెప్పాడు? వారి పరిస్థితులు ఏమిటి? ఉద్దేశ్యము ఏమిటి? కేవలము ఈ చారిత్రిక సందర్భమును పరిగణించుట ద్వారా మాత్రమే ఈ వాక్యభాగమును మనం సరిగా అర్థం చేసుకుంటాము.

కాబట్టి, పాత నిబంధన ప్రవక్తల విషయములో పరమాణుకమైన మరియు అచారిత్రికమైన సుప్రసిద్ధ దృక్కోణములను మనం తిరస్కరించాలి, మరియు బదులుగా వ్యాకరణాయుత-చారిత్రిక లోతైన

వివరణ ద్వారా వాస్తవిక అర్థమును కనుగొనుటకు కష్టపడి పనిచేయాలి. ప్రవచనము యొక్క వాస్తవిక అర్థమును మనం అర్థం చేసుకున్న తరువాత, నేడు ఆ ప్రవచనమును ఎలా అనువర్తించుకోవాలో అర్థం చేసుకొనుటకు మనకు సహాయపడే సురక్షితమైన ఆధారము మనకు ఉంటుంది.

ఇప్పటివరకు, పాత నిబంధన ప్రవచన గ్రంథములను గూర్చిన సందేహమును అధిగమించుటకు మనము నేర్చుకొనవలసిన రెండు విషయాలను చూశాము: ప్రవక్త యొక్క అనుభవము మరియు వాస్తవిక అర్థము యొక్క ప్రాముఖ్యత. ఇప్పుడు, జాగ్రత్త వహించవలసిన మూడవ విషయమును చూద్దాము – ప్రవచనము యెడల క్రొత్త నిబంధన దృక్కోణము.

## క్రొత్త నిబంధన దృక్కోణాలు

పాత నిబంధన ప్రవచనము మీద క్రొత్త నిబంధన దృక్కోణములను మనం పరిగణించినప్పుడు, చాలా విషయములు వెలుగులోకి వస్తాయి. తరువాత పాఠములలో ఈ అంశమును మనము మరలా చూద్దాము, కాని ఈ సమయములో క్రొత్త నిబంధన యొక్క రెండు కోణములను చర్చించుట సహాయకరముగా ఉంటుంది: మొదటిగా, ప్రవక్తల అధికారము యెడల క్రొత్త నిబంధన దృక్కోణము; మరియు రెండవదిగా, క్రొత్త నిబంధన పాత నిబంధన ప్రవచనమును అనువర్తించిన మార్గాలు.

### అధికారము

పాత నిబంధన ప్రవచనముల అధికారము విషయంలో పూర్తి నమ్మకం కలిగియున్నట్లుగా యేసు మరియు క్రొత్త నిబంధన అపొస్తలులు చూపించారు. ప్రవక్తల రచనలను అధికారికమైనవిగా వారు నివేదించారు, మరియు ప్రవక్తల యొక్క ఉద్దేశాలను కూడా అధికారికమైనవిగా నివేదించారు.

#### ప్రవచన లేఖనాలు

మొదటిగా, యేసు మరియు అపొస్తలులు ప్రవక్తల యొక్క పరిశుద్ధ లేఖనములకు సమర్పించుకొనుటను వారు ధృవీకరించారు. యేసు ఆయన కాలములో బైబిలానుసారమైన యూదామత బోధనలకు నమ్మకంగా ఉన్నాడని చెప్పనవసరం లేదు. వాస్తవంగా చెప్పాలంటే, ఆ కాలములోని యూదా మతము యొక్క ప్రధాన బోధనలలో హెబ్రీ బైబిలు యొక్క సంపూర్ణ అధికారము ఒకటిగా ఉంది, కాబట్టి ఆయన పరిచర్య పాత నిబంధన యొక్క పవిత్ర లేఖనాలకు అనుగుణంగా ఉన్నదని యేసు పదేపదే ధృవీకరించాడు. ఉదాహరణకు, మత్తయి 5:17లో, యేసు స్వయంగా ఇలా సెలవిచ్చాడు:

> ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు (మత్తయి 5:17).

మోషే అధికారమును మాత్రమే గుర్తించాను అని మాత్రమే యేసు ఇక్కడ చెప్పలేదు గాని, ప్రవక్తల వచనములను కూడా గుర్తించాను అని చెప్పాడని గమనించండి. ఈ విషయంలో క్రొత్త నిబంధన

రచయితలందరు యేసును అనుసరించారు. ప్రవక్తల వచనములను అధికారికమైన లేఖనములుగా వారు ఎల్లప్పుడు సూచించారు.

## ప్రవచన ఉద్దేశాలు

యేసు మరియు అపొస్తలులు ప్రవక్తల యొక్క పవిత్ర లేఖనాలను ప్రేమించారను విషయమును చూడడం ఎంత ప్రాముఖ్యమో, ప్రవక్తల యొక్క వాస్తవిక ఉద్దేశములకు కట్టుబడి ఉన్నారను విషయమును గ్రహించడం కూడా అంతే ప్రాముఖ్యం. క్రొత్త నిబంధన రచయితలు ప్రవచనమును అర్థము చేసుకొనే విషయంలో ఏకపక్షంగా లేరు. ప్రవక్తల మీద తమ సొంత అర్థములను వారు రుద్దలేదు. బదులుగా, వారు ప్రవచనము యొక్క వాస్తవిక అర్థమును కనుగొని ఆ స్థిరమైన పునాది మీద నిర్మించడంలో ఎక్కువ శ్రద్ధ చూపారు.

పాత నిబంధనను తమకు ఇష్టమైన రీతిలో అనువదించడం క్రొత్త నిబంధన రచయితలకు దేవుడిచ్చిన హక్కు అని చాలామంది ప్రజలు భావించడం నేడు చాలా ప్రాచుర్యం పొందిన విషయంగా ఉంది. కాని సత్యము మరుగుచేయబడలేదు. క్రొత్త నిబంధన రచయితలు పాత నిబంధన ప్రవచనముల యెడల చాలా శ్రద్ధ కలిగియున్న విషయము క్రొత్త నిబంధనలోని రెండు వాక్యభాగముల ద్వారా స్పష్టం చేయబడింది.

ప్రవక్తల ఉద్దేశము యెడల కలిగియున్న ఈ నిబద్ధత అపొస్తలుల కార్యములు 2:29-31లో పేతురు తన్ను గూర్చి వివరించుకున్న విధానంలో కనిపిస్తుంది. కీర్తనలు 16లోని భాగమును ఉల్లేఖించిన తరువాత, పేతురు దీనిని 29వ వచనములో చెప్పాడు:

> సహోదరులారా, మూలపురుషుడగు దావీదునుగూర్చి మీతో నేను ధారాళముగ మాటలాడవచ్చును. అతడు చనిపోయి సమాధిచేయబడెను; అతని సమాధి నేటివరకు మన మధ్య నున్నది. అతడు ప్రవక్తయై యుండెను గనుక అతని గర్భఫలములోనుండి అతని సింహాసనముమీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి ... దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను (అపొస్తలుల కార్యములు 2:29-31).

కీర్తనలు 16లోకి తన సొంత క్రైస్తవ అలోచనలను రుద్దడానికి తనకు హక్కు కలదని పేతురు చెప్పలేదు అను విషయమును గమనించండి. విరుద్ధంగా చెప్పాలంటే, దావీదు యొక్క ప్రవచన వాక్కులను గూర్చి దావీదు యొక్క అనుభవము మరియు దావీదు యొక్క ఉద్దేశముల వెలుగులో అతడు అనువదించాడు.

అదే విధంగా, అపొస్తలుడైన యోహాను కూడా ప్రవచనము యొక్క వాస్తవిక అర్థము యెడల తీవ్రమైన శ్రద్ధ చూపించాడు. యోహాను 12:39-40లో, యెషయా 6లోని ప్రవచనములను యోహాను సూచించాడు. అతను ఏమి చెప్పాడో వినండి:

> “వారు కన్నులతో చూచి హృదయముతో గ్రహించి మనస్సు మార్చుకొని నావలన స్వస్థపరచబడకుండునట్లు ఆయన వారి కన్నులకు అంధత్వము కలుగజేసి వారి



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

> హృదయము కఠినపరచెను" అని యెషయా మరియొక చోట చెప్పెను (యోహాను 12:39-40).

యెషయా గ్రంథములోని ఈ వాక్యభాగమును యోహాను యేసు పరిచర్యకు అనువర్తించాడు. అయితే అతను తన అనువాదమును ధృవీకరించిన విధానమును వినండి. తరువాత వచనములో, యోహాను 12:41లో, ప్రవక్త యొక్క ఉద్దేశమును అతడు నివేదించాడు.

> యెషయా ఆయన మహిమను చూచినందున ఆయననుగూర్చి ఈ మాటలు చెప్పెను (యోహాను 12:41).

యెషయా యొక్క అనుభవము మీద మరియు యెషయా తన మాటలు ఎలా అర్థం చేసుకోబడాలని ఉద్దేశించాడో అను విషయము మీద యోహాను దృష్టిపెట్టాడు. యోహాను యెషయా ప్రవచనమును తన లక్ష్యాలకు అనుకూలమైన రీతిలో తీసుకోలేదు. బదులుగా, ప్రవక్త యొక్క కర్తృన పరముగా ప్రేరేపించబడిన ఉద్దేశములకు తననుతాను సమర్పించుకోడానికి ప్రయత్నించాడు.

క్రైస్తవులముగా, క్రొత్త నిబంధన రచయితల మాదిరిని మనం అనుసరించాలి. పాత నిబంధన ప్రవచన వాక్యములను అధికారికముగా మాత్రమే చూచుట కాదుగాని, ఆ ప్రవచనముల వెనుక ఉన్న వాస్తవిక అర్థమును కూడా మనం గ్రహించాలి.

## అనువర్తనము

ప్రవచనము యొక్క వాస్తవిక అర్థము యేసుకు మరియు క్రొత్త నిబంధన రచయితలకు ప్రాముఖ్యమైనది గనుక, వారు వాస్తవిక అర్థమును కేవలం పునరావృతం మాత్రమే చేయలేదు. బదులుగా, క్రీస్తు మరియు ఆయన అనుచరులు ప్రవచన వాక్కును తమ కాలములో జరుగుతున్న దేవుని యొక్క నాటకీయ కార్యములకు అనువర్తించడానికి కట్టుబడి ఉన్నారు. ఈ అనువర్తనా ప్రక్రియ ఎలా పనిచేసిందో చూడాలంటే, మనము రెండు ఆలోచనలను పరిగణించాలి: మొదటిగా, భవిష్యత్తును గూర్చి ఏ విధమైన అంచనాలను ప్రవక్తలు ప్రస్తుతించారు? మరియు ఈ అంచనాల యొక్క నెరవేర్పును క్రొత్త నిబంధన రచయితలు ఎలా చూశారు?

### ప్రవచనాత్మక అంచనాలు

ఈ పాఠములన్నిటిలో భవిష్యత్తును గూర్చి పాత నిబంధన ప్రవచించిన ప్రవచనములను మరియు నిరీక్షణలను మనం వివరించుదాము, కాని ప్రస్తుతానికి, క్రొత్త నిబంధన దృక్కోణము వైపు ఒక ధోరణిని అందించడానికి సాధారణ మాటలలో మనం మాట్లాడుదాము. సులభంగా చెప్పాలంటే, పాపము లోకములో విధ్వంసకరమైనదని ప్రవక్తలకు తెలుసు. దేవుని ప్రజలు కూడా దుష్టులైపోయారు గనుక దేవుడు వారిని చెరలోకి పంపించాడు. కాని పాపము యొక్క ఈ భయంకరమైన ఫలితాలలో కూడా, దేవుడు పరిస్థితులను సరిచేసే సమయం కొరకు ప్రవక్తలు ఎదురుచూశారు. ఈ భవిష్యత్తు దుష్టులకు తుదితీర్పు మరియు నమ్మకస్తులకు శాశ్వత ఆశీర్వాదములు కలిగించే సమయం. మానవ చరిత్ర యొక్క ఈ ముగింపును వివరించుటకు ప్రవక్తల యొద్ద అన్ని రకాలైన పదములు ఉన్నాయి. వారు దీనిని



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

గూర్చి, “ప్రభువు దినము” అని చెప్పారు. వారు దీనిని గూర్చి, “అంత్యదినములు” అని చెప్పారు. ఈ గొప్ప భవిష్యత్తు, దేవుడు లోకములో కలుగజేసుకొని అన్నిటిని ముగింపుకు తీసుకువచ్చే సమయం.

## ప్రవచనాత్మక నేరవేర్పులు

ఇప్పుడు, ఈ పాత నిబంధన ప్రవచనాత్మక అంచనాలను నిర్వహించే ప్రత్యేకమైన మార్గములను క్రొత్త నిబంధన కలిగియుంది. క్రీస్తులో ఈ నిరీక్షణలన్నిటి యొక్క నెరవేర్పును వారు ఏ విధంగా అర్థం చేసుకున్నారో మనం చూడాలి. యేసు మరియు అపొస్తలుల యొక్క కాలములో, చాలామంది ఇశ్రాయేలీయులు ప్రతీకార దినము అతి త్వరలో వస్తుందని భావించారు. మానవ చరిత్రను ముగింపుకు తీసుకువచ్చే మెస్సీయ కొరకు వారు ఎదురుచూశారు. మరియు ఒక మాటలో, క్రైస్తవులు యేసును మెస్సీయగా అంగీకరించారు, తద్వారా ఈ ప్రవచనాత్మక నిరీక్షణలన్నిటి నెరవేర్పును అంగీకరించారు. పాత నిబంధన ప్రవచనమును గూర్చిన క్రైస్తవ అవగాహనకు యేసు వ్యాఖ్యానశాస్త్ర కేంద్రముగా ఉన్నాడు.

ప్రవక్తల అనువాదము క్రీస్తు-కేంద్రముగా ఉండాలని యేసు స్వయంగా నొక్కి చెప్పాడు. ఆయన ఎమ్మాయి మార్గములో తన శిష్యులతో మాట్లాడుచుండగా క్రీస్తు-కేంద్రీకృత అనువాదమును నొక్కి చెప్పాడు. లూకా 24:25-26లో, యేసు ఈ మాటలు చెప్పాడు:

> అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలన్నిటిని నమ్మని మందమతులారా, క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యము కాదా అని వారితో చెప్పెను. (లూకా 24:25-26).

ఆయన అనుచరులు ఆయనను పాత నిబంధన ప్రవచనముల నెరవేర్పుగా చూడాలని ఆశించాడు. ఈ కారణమునుచేత, తరువాత వచనమైన, లూకా 24:27 ఇలా సెలవిస్తుంది,

> మోషేయు సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెన (లూకా 24:27).

లూకా దీనిని ఎలా చెప్పాడో గమనించండి – *తన్ను గూర్చి* ప్రవక్తలు చెప్పిన వాటిని యేసు వివరించాడు. కాబట్టి, క్రొత్త నిబంధన ప్రవక్తలు ప్రవచనము యొక్క వాస్తవిక అంచనాల ప్రాముఖ్యతను ధృవీకరించారు. అయితే ఈ ప్రవచనాత్మక అంచనాలను క్రీస్తు యొక్క వ్యక్తిత్వము మరియు కార్యముతో అనుసంధానించారు.

వాస్తవంగా, పాత నిబంధన ప్రవక్తలు నిరీక్షణ మరియు ఆశల మార్గమును స్థాపించారు. గొప్ప తీర్పు మరియు ఆశీర్వాదపు గొప్ప భవిష్యత్తు కాలము రాబోతుంది. ఇప్పుడు క్రొత్త నిబంధన ఆ విక్షేపమార్గమును తీసుకొని భవిష్యత్తులోకి దానిని గుర్తించి, క్రీస్తు మొదటి రాకడలో, నేడు ఆయన రాజ్యములో నెరవేర్పును కనుగొంటుంది, మరియు క్రీస్తు మహిమలో తుదకు తిరిగి వచ్చినప్పుడు కూడా నెరవేర్పును కనుగొంటుంది.

ఈ పాఠముల క్రమములో తరువాత మనము చూడబోవుచున్నట్లుగా, క్రీస్తు ఆయన రాజ్యములోని ఈ మూడు దశలలో పాత నిబంధన ప్రవచనాత్మక అంచనములన్నిటిని నేరవేర్చాడని క్రొత్త నిబంధన వివరిస్తుంది: రెండువేల సంవత్సరముల క్రితం భూలోక పరిచర్యలో, రాజ్య ఆవిష్కృతములో చాలావరకు ఆయన నెరవేర్చాడు. సంఘ చరిత్రయంతటిలో ఆయన రాజ్య కొనసాగింపులో పాత నిబంధన



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

అంచనాలను నెరవేర్చుతూనే ఉన్నాడు. మరియు చివరికి, క్రీస్తు తిరిగి వచ్చి రాజ్యమును నెరవేర్పుకు తీసుకువచ్చినప్పుడు ప్రవచనములన్నిటినీ సంపూర్ణంగా నెరవేర్చుతాడు. క్రీస్తు కార్యము యొక్క ఈ మూడు దశలు క్రొత్త నిబంధన రచయితలకు వ్యాఖ్యానశాస్త్ర నమూనాను అందించాయి, మరియు ఈ నమూనాతో, వారు పాత నిబంధన ప్రవక్తల యొక్క నిరీక్షణలన్నిటిని మరియు ఆశలన్నిటిని తమ కాలమునకు వర్తింపజేయగలిగారు.

క్రీస్తు అనుచరులముగా, పాత నిబంధన ప్రవచనములను ఏ విధంగా తీసుకోవాలి మరియు క్రీస్తు మొదటి రాకడకు, రాజ్యము యొక్క కొనసాగింపుకు మరియు క్రీస్తు యొక్క రెండవ రాకడకు వాటిని ఎలా అనువర్తించాలి అను విషయమును మనం తప్పక నేర్చుకోవాలి.

## ముగింపు

ఈ పరిచయ పాఠంలో, పాత నిబంధన ప్రవచనమును గూర్చిన పూర్తి అధ్యయనమును మార్గనిర్దేశం చేసే నాలుగు అంశాలను మనం పరిశీలించాము. మూడు ముఖ్యమైన వ్యాఖ్యనశాస్త్ర దృక్కోణముల మీద దృష్టి పెడుతూ బైబిలులోని ఈ భాగము మీద మనకున్న సందేహామును మనము అధిగమించాలి. ప్రవక్తల అనుభవములను మనం నేర్చుకోవాలి, మరియు ప్రవచనములోని వాస్తవిక అర్థము యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాలి. తరువాత ప్రవచనము మీద క్రొత్త నిబంధన కలిగియున్న దృక్కోణమును అనుసరించుట నేర్చుకోవాలి.

రాబోవు పాఠంలో, ఈ మూడు ముఖ్యమైన వ్యాఖ్యానశాస్త్ర దృక్కోణములను మరింత లోతుగా పరిశీలించబోతున్నాము. మొదటిగా, ప్రవక్త యొక్క అనుభవమును పరిశీలిస్తాము, తరువాత వాస్తవిక అర్థము యొక్క ప్రాముఖ్యతను పరిశీలిస్తాము. మరియు తదుపరి, చివరిగా పాత నిబంధన ప్రవచనమును క్రొత్త నిబంధన రచయితలు ఎలా ఉపయోగించారో మరింత లోతుగా పరిశీలిస్తాము. ఈ వివిధ అంశాలను పరిశీలిస్తుండగా, సంఘమునకు క్షేమాభివృద్ధి కలిగించి దేవునికి మహిమ తెచ్చే ప్రవచనము మీద ఒక దృక్కోణమును కనుగొందాము.